విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 11, మార్చి 2025

రైతులను కాపాడండి

- రైతుల పంటలను కాపాడి వారికి వెంటనే నష్టపరిహారం అందజేయాలి
- సాగులో ఉన్న దేవాలయ మాన్యం భూములను బహిరంగ వేలం ద్వారా రైతులకే కేటాయించాలి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామ రైతులను రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి కాపాడాలని, వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి జి. సోమన్న, సహాయ కార్యదర్శి కె.భాస్కర్‌లు కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు నుంచి యాజమాన్యం గ్రామాల రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా పంటలకు నష్టం కలగజేస్తూ రైతులు వెళ్లి యాజమాన్యాన్ని అడిగితే వారిపై కేసులు పెట్టిస్తున్నారని, రైతుల మీద పడి రాబందుల్లా పీక్కు తినడమే పరిపాటిగా మారిందని, రైతుల సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యాడన్నారు. ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అధికారులందరూ కంపెనీ యాజమాన్యాలకి వత్తాసు పలుకుతుంటే రైతు గోడు ఎవరికి చెప్పుకోవాలని, దశాబ్దాలుగా గ్రామంలో ఉన్న దేవాలయ మాన్యం భూములు గ్రామ సభలో బహిరంగ వేలం ద్వారా రైతులకు కౌలుకు ఇస్తూ ఉంటారని, దీనివల్ల సన్న, చిన్నకారు కౌలు రైతులు కౌలుచేసుకుంటూ ఉపాధి పొందుతున్నారని, అలాంటిది మాన్యం భూముల్లో రైతులు పంటలు వేసుకుని సాగులో ఉండగానే ఎండోమెంట్ వారు రాంకో సిమెంట్ యాజమాన్యానికి మాన్యం భూములను రాసిచ్చే విధంగా జీవో ఇవ్వడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. దేవాదాయ శాఖ వారు రాంకో సిమెంట్ కంపెనీకి ఇచ్చిన జీవోలు రద్దుచేసి బహిరంగ వేలం ద్వారా మాన్యం భూములను రైతులకు కేటాయించాలని, ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలని, రైతులకు పంట పొలాలకు వెళ్లడానికి అనుకూలంగా రైల్వే ట్రాక్ కు ఒక అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో సంజామల రైతు సంఘం నాయకులు అబ్రహం, కల్వటాల గ్రామ రైతులు ప్రతాపరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పెద్దయ్య, వినయ్ పుల్లయ్య శ్రీను నాగేశ్వరరావు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలపై చర్యలేవి..?

విశాలాంధ్ర - బేతంచెర్ల : ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవో ఫజల్ రెహమాన్కు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యన్న ఉదయ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సదు పాయాలు లేకుండా ప్రభుత్వ జీవో నెంబర్ 1ని తుంగలో తొక్కిగత కొన్ని సంవత్సరాల నుండి కనీసం ప్రభుత్వ అనుమతులు లేకుండా అప్పర్ ప్రైమరీ వరకు మాత్రమే అనుమతులు కలిగి ఉండి అనధికారికంగా 8,9,10 తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలు ఉన్నత విద్యార్థుల తరగతుల నిర్వహణ,కొన్ని అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు లేకుండా నిర్వహిస్తున్నారు. తక్షణమే వీటిపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు భాస్కర్,శేఖర్, నారాయణరెడ్డి, చందు, సాగర్,మహేష్, సాయి, హేమంత్,వసంత్,కుమార్ సుభాష్ సూర్య రాజు వెంకీ దుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ కార్యదర్శి సస్పెండ్

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలోని సచివాలయం-2 కార్యదర్శ ఎ.సురేష్ బాబును సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారని ఎంపిడిఒ శివ సి మల్లేశ్వరప్ప పత్రికా ప్రకటన విడుదల చేశారు. సచివాలయం- 2 కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో రూ.8 లక్షల 48వేల రూపాయలను తీసుకొని పరార్ అయినట్లు పేర్కొన్నారు. నాటి నుండి నేటి వరకు విధులకు హాజరు కాకపోవడంతో జిల్లా కలెక్టర్ సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారని ఎంపీడీవో సూచించారు. గ్రేడ్ 5పంచాయతీ కార్యదర్శి ఏ.సురేష్ బాబును రూల్ నెంబర్ 8 సిసిఎ ప్రకారం సస్పెండ్ చేశారని తెలిపారు.

ప్రతి రైతు ఆపర్‌లో రిజిస్టర్ చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రతి రైతుకు ఒక విశిష్ట సంఖ్య ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ మండలంలో పొలం ఉన్న ప్రతి రైతుకు (ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ) పోర్టల్‌లో రిజిస్టర్ చేయడం జరుగుతుందన్నారు. ఒక విశిష్ట సంఖ్య ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సంఖ్య (రైతు గుర్తింపు కార్డు) ద్వారానే ప్రభుత్వం అందజేయు అన్ని సబ్సిడీలు, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఎఫ్ ఎం ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ప్రతి రైతు తమ సమీపంలోని రైతు భరోసా కేంద్రం పాసుబుక్కు ఆధార్ కార్డు మరియు రిజిస్టర్ మొబైల్ తీసుకొని వెళ్లాలన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు ఉపయోగించుకోవాలన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్సు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : కోవెలకుంట్ల మండల పరిధిలోని పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులు వారి హాల్ టికెట్ చూపి ఏ విధమైన బస్ పాస్ లేకున్నా కూడా పల్లె వెలుగు బస్సులలో ఈ నెల 17నుండి 31 వరకు 10వ తరగతి పరీక్షలు ఉన్న రోజులలో ఉచితంగా ప్రయాణించే వచ్చును. ఈ అవకాశాన్ని 10 వ తరగతి విద్యార్థులు అందరూ ఉపయోగించు కొనవలెనని ఆయన తెలిపారు.

కన్నతల్లిని కడతేర్చిన కొడుకు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండల కేంద్రమైన ఉయ్యాలవాడలోని తెలుగు పేటలో కన్నతల్లిని రోకలిబండతో కొట్టి చంపిన కసాయి కొడుకు వివరాల్లోకి వెళితే ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన తెలుగు పుల్లమ్మ 75 సంవత్సరాలు అనే మహిళను సోమవారం ఉదయం 6గంటలకు తాగుడుకు బానిసైన కొడుకు గురవయ్య తల్లిని తన ఆస్తిని తన పేరుమీద రాయించాలని గొడవపడ్డాడు దీంతో ఆమె ఒప్పుకోకపోవడంతో తల్లి అని కూడా చూడకుండా రోకలిబండతో తలపై కొట్టడంతో తీవ్రంగా గాయపడింది ఆమెను ఆమెను స్థానికులు ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ డాక్టర్లు ఆమెను పరిశీలించి మరణించినట్లు ధృవీకరించారు దీంతో అల్లుడు రమణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉయ్యాలవాడ ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట

విశాలాంధ్ర-పాణ్యం : శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల అభ్యర్థులకు పెద్దపీట వేయడంలో ఒక టిడిపికే సాధ్యమని రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ బాబు అన్నారు. బిటి నాయుడు, బీద రవిచంద్ర, కావలి గ్రీష్మకు శాసనమండలిలో ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించి టిడిపి బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మరొకసారి నిరూపణ అయిందన్నారు.

పంట నమోదు వివరాలు సరిచూసుకోండి

విశాలాంధ్ర-వెలుగోడు :రబి సీజన్‌కు సంబంధించి వెలుగోడు మండలంలో 3707 మంది రైతులు 10,890 ఎకరాల్లో పంటల సాగుకు సంబంధించి ఈ-పంట నమోదు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. స్థానిక రైతు సేవ కేంద్రంలో ఈ-పంట ముసాయిదా జాబితాను ఏవో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఈఓఆర్డి మురారి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు ఏపిఎం మల్లికార్జున, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నజీర్ శ్రీనివాసులు కృష్ణస్వామి శివమ్మ రామయ్య తులసమ్మలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరుగుతున్న లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల దర్శనార్థం వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ సంస్థ అన్ని ఏర్పాటు చేసినట్లు ఆళ్లగడ్డ డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ డిపో నుండి ఈనెల 13నుండి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. మొత్తం 33బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించకుండా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, కోటకొండ రమణలు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని నందిపాడు గ్రామానికి చెందిన గుండ్ర గుర్రప్ప (47) అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ బాబా ఫక్రుద్దీన్ సోమవారం తెలిపారు. ఏఎస్ఐ వివరాల మేరకు గుర్రప్ప గతంలో నాపరాల వ్యాపారం చేస్తూ కొడుకు చదువు కూతురు వివాహానికి ఇంటి అవసరాల తదితర వాటి నిమిత్తం ప్రైవేట్ ఫైనాన్స్‌లలో దాదాపు తొమ్మిది లక్షల వరకు అప్పు చేశాడన్నారు. అప్పులో మూడు లక్షల రూపాయల వరకు తీర్చిన ఇంకా ఆరు లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. గత కొన్ని నెలలుగా నాపరాల వ్యాపారం జరగకపోవడంతో చేసిన అప్పులు చెల్లించలేక పోయాడు. అప్పుల బాధతో మనోవేదనకు గురై ఇంట్లోనే సోమవారం విషపు మాత్రలు గుర్రప్ప మింగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తాడపత్రి ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు సూచన మేరకు ఇంకా మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. గురప్ప భార్య ఫిర్యాదు మేరకు సీఐ రమేష్ బాబు ఆదేశాలతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

భూ వివాదాన్ని రాజకీయం చేయడం తగదు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన భూ వివాదాన్ని రాజకీయం చేయడం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి తగదని టిడిపి నాయకులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు జయలక్ష్మి రెడ్డి, వివేకానంద రెడ్డి,అన్నెం జయ రామిరెడ్డి,కాంచని వెంకట కొండారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, గురు భాస్కర్ రెడ్డి, సమన్వయకర్త కోటపాడు శివరామి రెడ్డి,మండల తెలుగు యువత మండల అధ్యక్షులు గొంగటి హుస్సేన్ రెడ్డి, తెలుగు యువత ప్రధాన కార్యదర్శినంద్యాల ప్రసాద్ తదితరులు విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని ని విమర్శించారు. ఈనెల తొమ్మిదో తేదీన మండలంలోని చింతలాయిపల్లి గ్రామంలో భూ వివాదంతో రెండు కుటుంబాలు గొడవపడ్డారని దానిని బూచిగా చూపుతూ వైసీపీ సానుభూతిపరులపై టీడీపీ నాయకులు దాడి చేశారని మాజీ ఎమ్మెల్యే కాటసాని చెప్పడం హాస్యాస్పదమన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దాడిని ప్రోత్సహించాడని చెప్పడం ఎంతవరకు సబబు అన్నారు. అబ్దుల్లాపురం గ్రామ పరిధిలో చింతలాయ పల్లికి చెందిన అమినాబి, ఇమాంబి, జైనుబి లకు అంకిరెడ్డిపల్లి గ్రామనివాసేన వరలక్ష్మీ ల మధ్య చాలా సంవత్సరాలుగా భూ వివాదం నడుస్తున్నదని,ఎలాంటి హక్కు పత్రాలు లేని చింతలయపల్లి మహిళలు వైసీపీ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని మాజీ ఎమ్మెల్యే కాటసాని అండతో దౌర్జన్యంగా భూమిని సాగు చేశారన్నారు. 2008 నుండిఅభూమిపై అన్ని హక్కుపత్రాలు ఉన్న వరలక్ష్మి ని వారు సాగు చేసుకోనీలేదన్నారు. వరలక్ష్మి కోర్టును ఆశ్రయించగా ఎవరికి కేటాయించిన భూమిలో వారు మాత్రమే సాగు చేసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చిందని ఆమెకు వరలక్ష్మి కుటుంబ సభ్యులు సాగు చేసుకోవడానికి వెళ్ళగా వారే అడ్డగించి దాడి చేశారన్నారు. నిజా నిజాలు తెలుసుకోకుండా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని టిడిపి ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తగదని తెలిపారు. తన ఉనికిని కాపాడుకోవడానికి కాటసాని విమర్శిస్తున్నారన్నారు. ఇలాగే మా నాయకుడిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని తెలిపారు.

సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సారా నిర్మూలనకు ప్రభుత్వం నవోదయం 2.0 పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ మేరకు నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సారా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నాటు సారాను అరికట్టేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయం చేసుకొని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 19 గ్రామాల్లో నాటు సారా తయారీ కేంద్రాలను గుర్తించారని ఈ ప్రాంతాల నుండి అక్రమ రవాణా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మరో 129 గ్రామాల్లో నాటుసారా విక్రయ కేంద్రాలున్నాయని, వీటన్నింటినీ నిర్మూలించే బాధ్యత రెవెన్యూ, పోలీస్, అటవీ, ఎక్సైజ్ అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్ మాట్లాడుతూ నాటుసారా తయారీ చేసే వ్యక్తులు, తరలించేవారు, విక్రయించే వారిని గుర్తించి వివరాలు సేకరించేందుకు గ్రామ,మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, అటవీ, ఎక్సైజ్ అధికారులతో పాటు సర్పంచులు, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీల ద్వారా సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, బెల్లం సరఫరా చేసే వ్యాపారులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇప్పటి వరకు గుర్తించిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం నవోదయం 2.0 పోస్టర్ ను కలెక్టర్, జెసిలు ఆవిష్కరించారు.

వైసీపీతోనే విద్యార్థులకు తీవ్ర నష్టం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆంధ్రప్రదేశ్ లో కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం శ్రీ పథకం నిధులు సకాలంలో అందక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, ఆ నష్టాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ భర్తీ చేసి ఆంధ్రప్రదేశ్ లోని విద్యార్థులను ఆదుకోవాలని నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. సోమవారం ఢిల్లీలో లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, కేంద్ర వాటాను స్వీకరించిన 30 రోజులలోపు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర వాటాలను ఎస్ ఎన్ఏ ఖాతాకు బదిలీ చేయాలని, అయితే, 2023-24 ఆర్థిక సంవత్సరంలో వైకాపా ప్రభుత్వం మొదటి విడత బదిలీని 136 రోజులు ఆలస్యం చేసిందని, 142 రోజుల తర్వాత కూడా రెండవ విడత బదిలీ కాలేదని, ఈ జాప్యాల కారణంగా పిఎంశ్రీ పథకం అమలు తీవ్రంగా ప్రభావితం చేశాయని, దీంతో విద్యార్థులకు అవసరమైన విద్యాపరమైన మౌలిక సదుపాయాలు, సంస్కరణలు లేకుండా పోయాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఆ నిధులు విడుదల చేసి రాష్ట్ర విద్యార్థులను ఆదుకోవాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

ఉపాధి వేతనాలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర - రుద్రవరం : ఉపాధి హామీ పథకంలో కూలీ పనులను చేసుకుంటున్న వారికి పెండింగ్‌లో ఉన్న వేతనాలనువెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి రామచంద్రుడు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చిన్న కంబలూరు గ్రామంలో జరిగిన ఉపాధి హామీ కూలీలతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో పనిచేసుకుంటున్న కూలీలకు వేతనాలు రాక చాలా ఇబ్బంది పడుతున్నారని వంద రోజులు ఉపాధి పని పూర్తి చేసు కున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు కల్పించాలని, వేసవి కాల అలవెన్స్‌లను, ఫ్లే స్లిప్పులు, వలస కార్మికులకు ఉచిత రవాణా బియ్యం, గ్యాస్ బండ సౌకర్యాలు కల్పించాలాన్నారు. పెరిగిన నిత్య అవసర వస్తువుల ధరకు అనుకూలంగా ఉపాధి హామీ రేట్లు పెంచాలని ,ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబాలకు 25 లక్షలు చెల్లించాలని, భూమిలేని పేదవాళ్లకు భూమి ఇవ్వాలని ప్రతి గ్రామంలో ఇల్లు నిర్మించుకొనుటకు ప్రభుత్వం రూ.6లక్షలు ఇవ్వాలని, దళితులకు గ్రామీణ ప్రాంతాల్లో స్మశాన స్థలాలు కేటించాలన్నారు. మార్చి 12వ తేదీన విజయవాడ వద్ద ధర్నా నిర్వహిస్తు న్నామని ఈ ధర్నాలో కూలీలందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

12న 'ఫీజు' పోరు

విశాలాంధ్ర - డోన్ రూరల్ : ఈ నెల 12వ తేదిన జరిగే యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిపి ఎంపీపీ రాజ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని తెలిపారు. అందుకే జగన్, బుగ్గన పిలుపు మేరకు ప్రజల కోసం ఈనెల 12తేదీన వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చేపట్టబోతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా యువత పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాజ్ కుమార్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కురుకుంద హరి, నంద్యాల జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్ ,పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, మండల అధ్యక్షుడు సోమేష్ యాదవ్ ,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చి 12వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న యువత పోరుబాట కార్యక్రమాన్ని యువత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు నంద్యాల పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇసాక్ భాష అధ్యక్షతన యువత పోరుబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, రాష్ట్ర మాజీ ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, నాయకులు రసూల్ అజాద్, కౌన్సిలర్స్ ఆరిఫ్ నాయక్, మేసా చంద్రశేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, భాషిద్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలాముల్లా, నాయకులు రహంతుల్లా, గన్ని కరీం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - చాగలమర్రి : వైసీపీ ఆధ్వర్యంలో ఈ నెల 12న జిల్లా కేంద్రం నంద్యాల పట్టణంలో నిర్వహించే యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీపీ వీరభద్రుడు పిలుపునిచ్చారు. సోమవారం ముత్యాలపాడు బస్టాండులోని ఆయన స్వగృహంలో వైసీపీ శ్రేణులతో కలసి యువత పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సేవాదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, గణేష్‌రెడ్డి, సర్పంచ్ గోవిందయ్య, ప్రభుకాంత్, రంగయ్య,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో సోమవారం యువత పోరు పోస్టర్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం విడుదల చేశారు. మాజీ జెడ్పిటిసి నాయక్ నజీర్ సిరివెళ్ల పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజ్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు వైసిపి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయం

విశాలాంధ్ర - శిరివెళ్ల : ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయంగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, ప్రజలందరూ భాగస్వాములై ప్లాస్టిక్‌ను విడనాడి, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్న సదుద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్చి 15 మూడవ శనివారం ప్లాస్టిక్ రహిత కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు శిరివెళ్ల మండల ఈఓపిఆర్డి శ్రీనివాసుల శర్మ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ నిషేద, అవగాహన, విస్తృత ప్రచార కార్యక్రమంలో గ్రామపంచాయతీ సచివాలయ శానిటేషన్ ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు భాగస్వాములు కావాలని సూచించారు. హొటళ్ళ వ్యాపార కేంద్రాలు, సూపర్ మార్కెట్, ఇతర దుకాణాల యజమానులు సంపూర్ణ సహకారం అందించాల్సి ఉందన్నారు. శిరివెళ్ల మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ప్లాస్టిక్‌ను నిషేదించాలని, ప్రతి ఒక్కరూ గుడ్డ మరియు పేపర్ సంచులనే వాడాలని ఇఓపీఆర్‌డి శ్రీనివాసుల శర్మ పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకంపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు శనివారం నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఇఓపిఆర్డి పిలుపునిచ్చారు.

సాంకేతిక పద్ధతులు అంది పుచ్చుకోవాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : రైతులు వ్యవసాయంలో వచ్చే నూతన సాంకేతిక పద్ధతులు అందిపుచ్చుకోవాలని విస్తరణ ఉపసంచాలకులు ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయం విశ్వవిద్యాలయం గుంటూరు డాక్టర్ ముకుందరావు పేర్కొన్నారు. యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రం నందు 2024-2025 సంవత్సర శాస్త్రీయ సలహా మండలి సమావేశం నంద్యాల జిల్లా వ్యవసాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ జాన్సన్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. రైతులు ఎదుర్కొన్న సమస్యలకు పరిష్కారాలు చూపటానికి వచ్చే సంవత్సరం వ్యవసాయ ప్రణాళికలు రూపొందించడానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మి, శాస్త్రవేత్తలు రిటైర్డ్ ఏ డి ఆర్ ఎం ఆర్ శ్రీనివాసులు కెవికే బనవాసి సమన్వయ కర్త రాఘవేంద్ర, అధికారులు సుజాత, సురేష్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

చదరంగం పోటీల్లో.. విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ వారిచే శ్రీరామకృష్ణ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన చదరంగం పోటీలలో ఎల్కెఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు, ప్రోత్సాహక పత్రాలు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, కోఆర్డినేటర్స్, ఏవో, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలో విధులు నిర్వహిస్తున్న ఓ పంచాయతీ కార్యదర్శి ఆత్మ త్యాయత్నానికి ప్రయత్నించనట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని తన నివాసంలో పంచాయతీ కార్యదర్శి బ్లేడుతో చేతి మణికట్టుపై కోసుకొని ఆత్మహత్యానికి ప్రయత్నించడం తీవ్ర కలకలం రేపుతున్నది. తీవ్ర రక్తస్రావం కావడంతో కుటుంబ సభ్యులు గమనించి ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. వైద్యులతో చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్నాడు. ఆత్మహత్యయత్నానికి కారణం విధుల ఒత్తిడితోనా లేదా కుటుంబ సమస్యలతోన అన్నది తెలియాల్సి ఉంది. ఏదేమైనా పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యయత్నానికి పాల్పడడం ఉద్యోగులలో ప్రజలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 11, మార్చి 2025

ప్రమాదవశాత్తు మూడు గడ్డివాములు దగ్ధం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: ప్రమాదవశాత్తు నిప్పు రగులుకొని మూడు గడ్డివాములు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని ఎరుకల చెరువు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు గ్రామ సమీపంలో ఉన్న మొలక సుంకన్న కళ్ళంబొడ్డిలో జొన్న సొప్ప, వేరుశనగ గడ్డివాములు అగ్నికి ఆహుతి అయినట్లు వారు తెలిపారు. కళ్ళం దొడ్డిలో ఉన్న వ్యవసాయ పనిముట్లు, పైపులు పూర్తిగా కాలిపోవడంతో రైతుకు రూ.20 లక్షల నష్టం జరిగినట్లు వారు తెలిపారు. డోన్ అగ్నిమాపక కేంద్రా నికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు మరొక చోటికి వ్యాపించకుండగా అదుపు చేసినట్లు వారు తెలిపారు. రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

అగ్నికి ఆహుతైన విద్యుత్ మోటర్ : ప్రమాదవశాత్తు విద్యుత్ మోటర్ అగ్నికి ఆహుతై రూ.60 వేల నష్టం జరిగిన సంఘటన మండల పరిధిలోని అమకతాడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు వివరాల మేరకు

రైతు బోధపాటి హనుమన్న గ్రామ పొలిమేరలో ఉన్న పొలంలో బోరుబావికి విద్యుత్ మోటార్ వేసుకొని నీటితో పొలము తడుపుకొని పంటలు సాగు చేస్తున్నారన్నారు. ప్రమాదవశాత్తు నిప్పు రగులుకొని విద్యుత్ మోటారు, వైర్లు, పైప్ లైన్, స్టార్టర్ అగ్నికి ఆహుతయాయని వారు తెలిపారు. అగ్నికి పూర్తిగా కాలిపోవడంతో వీటి నష్టం దాదాపు రూ.60 వేలు అని వారు తెలిపారు.

17న చేనేతరంగ కార్మికుల సమస్యలపై ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: చేనేతలు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయాలని చేనేత కార్మికసంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పిల్లల మర్రి నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం సీఆర్ భవన్ నందు రాష్ట్ర అధ్యక్షులు బుడిగే మాధవ స్వామి అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ రామాంజనేయులు హాజరైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేత వస్త్రారంగంపై కేంద్ర ప్రభుత్వం వేసినటువంటి జీఎస్టీని తక్షణమే రద్దు చేయాలని, చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. ఎన్నికల ముందు ప్రతి చేనేత కార్మికులకి కుటుంబాలకు 200 వరకు కరెంటు యూనిట్లను ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు దాన్ని అమలు

చేయాలేదన్నారు. చేనేత రంగ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో రూ.2000 కోట్ల రూపాయలు కేటాయించాలని, సహకార రంగాలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల చేనేత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కదుపు కన్నయ్య, నీలూరి లక్ష్మయ్య, జన్నతు, భారతి, బుదుగ వెంకటరమణ, సహాయ కార్యదర్శులు పామిశెట్టి గోవిందు, గోరుముక్కల బాలాజీ, పి.హరి, వై.పీతాంబర రావు, కోశాధికారి బత్తుల మోహన్ రావు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

కాలినడకన బయలుదేరిన భక్తులు

విశాలాంధ్ర - గూడూరు: శ్రీవారి దర్శనార్థం గూడూరుకు చెందిన భక్తులు కాలినడకన తిరుమలకు బయలు దేరారు. సోమవారం ఉదయం కాలి నడకన వెళ్లే భక్తులు చేపల రంగడు, బీసీ సీతా రామయ్య శెట్టి, కొంగనపాడు వెంకటేశ్వర్లు బీడీల వెంకటేష్ కురువ వెంకట రాముడు, మనోహర్‌తో పాటు మరికొందరు స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పాదయాత్రగా తిరుమలకు బయలుదేరారు. వారికి వెంకటేశ్వర స్వామి భక్త బృందం సంఘీభావం ప్రకటించి ఊరేగింపుతో సాగనంపారు. పాదయాత్రతో తిరుమలకు వెళ్లే భక్తులకు లద్దగిరి సమీపంలో గూడూరు వెంకటేశ్వర స్వామి భక్త బృందం, మాజీ జెడ్పీటీసీ ఎల్.వెంకటేశ్వర్లు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించారు. ఎల్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా గూడూరు నుండి తిరుమలకు కాలినడకన వెళ్లడం ఆనవాయితీగా వస్తుందని గుర్తు చేశారు. భోజన సౌకర్యం కల్పించిన వారిలో ఎల్.వెంకటేశ్వర్లతో పాటు కౌన్సిలర్ దాసు, సాక్షి విలేకర్ శ్రీనివాసులు, మూలగిరి మద్దిలేటి, టీఎస్, డ్రైవర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

బీటీ నాయుడుకు ఎమ్మెల్సీ ఇవ్వడంపై హర్షం

విశాలాంధ్ర - పెద్దకడబూరు: బీటీ నాయుడుకు మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంపై ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఏసేపు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పెద్దకడబూరులో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడూ న్యాయం చేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన బీటీ నాయుడుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గం ముద్దు బిడ్డ బీటీ నాయుడు భవిష్యత్తులో ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని కోరారు. నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను త్వరగా అమలు చేయాలి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: సుప్రీంకోర్టు ఎస్సీలకు వర్గీకరణ చేయాలని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మెస్పీ జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ, జిల్లా అధ్యక్షులు రెడ్డి పోగు భాస్కర్ మాదిగ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అమకతాడు గ్రామ మాదిగ పేటలో ఎమ్మార్పీఎస్ ముఖ్య అతిథులుగా వచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు పవన్ కుమార్ మార్కెట్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ కొరకు 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటమని వారన్నారు. పోరాటాల ఫలితంగా 2024 ఆగస్టు 1 తేదీ సుప్రీం కోర్టు ఎస్సీవర్గీకరణ చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎంఆర్పిఎస్ నాయకులు కేశవయ్య మాదిగ, ఎల్లన్న మాదిగ, బజార్ మాదిగ, గిద్దయ్య మాదిగ, గ్రామస్తులు మాణిక్యం, కారన్న, గంగాధర్ పాల్గొన్నారు.

పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న164 సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ సోమవారం రోజున

తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నాగ శిరోమణి, వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఉచితంగా గ్యాస్ సరఫరా చెయ్యాలని, అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, మెనూ ఛార్జీలు, కరెంటు బిల్లులు, ఈవెంట్ బిల్లులు, టీఏ, డీఏ బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మా గురుడు, పట్టణ కార్యదర్శి విజయేంద్ర మరియు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (కార్యకర్తలు) త్రివేణి, వరలక్ష్మి, చిట్టెమ్మ, వెంకటేశ్వరమ్మ, శిరీష, శ్రీదేవి, పరిమళ, కళావతి, అనసూయమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: వైసీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. సోమవారం మండల పరిధిలోని స్తోత్రం ఎర్రగుడి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు రాజశేఖర్ రెడ్డికి వాణిజ్యం విభాగంలో రాష్ట్ర కార్యదర్శిగా పదవి ఇవ్వడంతో మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు ప్రదీప్ రెడ్డి, క్రిష్ణగిరి మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి కలిసి బొకే అందజేసే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైసీపీ కార్యకర్తలకు నాయకులకు పదవులు ఇచ్చి అండగా ఉంటారన్నారు. జిల్లా, నియోజకవర్గ స్థాయిలో పార్టీ కోసం పని చేసే నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో వైసీపీ బలపడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కోరారు. 2029 ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మనందరం కలిసి కట్టుగా పనిచేసే గెలిపించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ అంగన్వాడీలను అరెస్టు చేయడం తగదు

విశాలాంధ్ర -వెల్దుర్తి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

చేపట్టారు. ఈ సందర్భంగా ఈదమ్మ, సరస్వతి, మాట్లాడుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సోమవారం సోమ వారం చలో విజయవాడలో మహా ధర్నా కార్యక్రమానికి బయలు చేరిన అంగన్‌వాడీలను రైల్వే స్టేషన్లో, బస్టాండ్‌లో మార్గమధ్యలో ఎక్కడపడితే అక్కడ అరెస్టులు దుర్మార్గమన్నారు. కనీసం వారికి ఎలాంటి సౌకర్యం కల్పించకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఇంత దౌర్జన్యానికి చేయడం సరైనది కాదన్నారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే తీర్చవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. వారబీ, ఈదమ్మ, సరస్వతి, మాబున్నీ, వరలక్ష్మి, గంగావతి, బజార్మ, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మాధవస్వామి, అనిల్ కుమార్, సీపీఐ మండల కార్యదర్శి టి.కృష్ణ, రాజు పాల్గొన్నారు.

గ్రామాన్ని పరిశుభ్రగా ఉంచుకోండి

విశాలాంధ్ర - గోనెగండ్ల: గ్రామాన్ని అందరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈవోపీఆర్డి అనంతసేనా అన్నారు. సోమవారం గోనెగండ్లలో తడి చెత్త నుండి సంపద సేకరణపై సోమవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రజలు తడి చెత్త పచ్చరంగు డబ్బా, పొడి చెత్తను నీలి రంగు డబ్బాలో వేసుకోవాలన్నారు. ఎక్కడంటే అక్కడ, బయట వెయ్యరాదని చెత్తను తమ ఇంటి వద్ద ఉంచుకుంటే గ్రామపంచాయతీ వాహనాలు ఇంటి ముంగిట వస్తాయని, ప్రజలు చెత్తను అందులో వేసి గ్రామ సుందరీకరణకు, సహకరించాలని కోరారు. గ్రామ కార్యదర్శి సతీష్ కుమార్, సర్పంచ్ పూజారి హైమవతి, వార్డు సభ్యులు అక్బర్, పంచాయతీ సిబ్బంది అనిల్, రంగస్వామి, క్రిష్ణ, సుభాన్, మేకానిక్ మల్లాంగ్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

విశాలాంధ్ర బ్యూరో- కర్నూలు: కట్టుబాట్లు, సంస్కృతి, సాంప్రదా యాల పేరుతో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా ప్రాణాలను ఫణంగా పెట్టి మహిళల అభ్యున్నతికి పోరాడిన భారతీయ సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జీవితం నేటి తరాలకు ఆదర్శం కావాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, నగర కార్యదర్శి భారతిలు కొనియాడారు. సోమవారం సావిత్రి బాయి పూలే 128 వ వర్ధంతి సందర్భంగా సోమవారం సీఆర్ భవన్ నందు ఏపీ మహిళా సమాఖ్య కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. నగర అధ్యక్షురాలు నాగేంద్రమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గిడ్డమ్మ, భారతీలు మాట్లాడుతూ కుల వ్యవస్థకు, పితృస్వా మ్యానికి, పురుషాధిక్య ధోరణులకు వ్యతిరేకంగా మహిళల హక్కుల సాధనకు, నూతన వ్యవస్థ కోసం పోరాడిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి సావిత్రి బాయి పూలే అన్నారు. శూద్రులు, అస్పృశ్యులు, మహి ళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన పూలే దంపతులు ఉద్యమ స్ఫూర్తితో సామాజిక అసమా నతలు, అణచివేతకు వ్యతిరేకంగా ఉద్య మించాలని వారు కోరారు. మహిళా సమాఖ్య నగర నాయకురాలు వెంకటేశ్వరమ్మ, సులోచనమ్మ, ఆదిలక్ష్మి, చంద్రకళ, శ్రీదేవి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో తాగునీటి సమస్య రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అర్జిదారులకు కమిషనర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ క్రిష్ణ, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, టీపీఆర్ఓ వెంకటలక్ష్మి, శానిటేషన్ సూపర్వైజర్

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోండి

విశాలాంధ్ర-హొళగుంద: గ్రామాన్ని ప్రతిఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈఓపీఆర్డీ చక్రవర్తి సోమవారం కోరారు. చెత్త నుండి సంపద సేకరణపై సోమవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను ఎక్కడంటే అక్కడ వేయరాదన్నారు. చెత్తను తమ ఇంటి వద్ద ఉంచుకుంటే గ్రామ పంచాయతీ వాహనాలు ఇంటి ముంగిట వస్తాయని, ప్రజలు చెత్తను అందులో వేసి గ్రామ సుందరీకరణకు సహకరించాలని కోరారు. రైతులు సేంద్రియ ఎరువులను కొని పంట పొలాలకు తక్కువ ధరలకు వేసుకుంటే ఎక్కువ దిగుబడి సాధించవచ్చని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ, సర్పంచ్ చలువాది రంగమ్మ, వైసీపీ నాయకుడు పంప పాల్గొన్నారు.

ఓపెన్ పరీక్షలకు 163 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా నుండి ఓపెన్ పబ్లిక్ పరీక్షకు మొత్తం 1342 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 1179 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 163 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సామెల్ పాల్ సోమవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రెగ్యుగలర్ ఇంటర్ సెకండియర్ పరీక్షలకు రావలసిన వారు 18481 గాను పరీక్షలు రాసిన విద్యార్థి విద్యార్థులు 18132, మిగతా 349 విద్యార్థి విద్యార్థులు హాజరు కాలేకపోయారు. ఎలాంటి మాస్ కాపీ జరగలేదు పరీక్షల కేంద్రాలకు స్క్వాడ్లుగా లాలప్ప పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర -వెల్దుర్తి: మండల కేంద్రంలోని ఎన్హెచ్ 44 హైవే సమీపంలో ఉన్న తిక్క తాత స్వామి టెంపుల్ సమీపంలో ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్‌ను ఢీకొంది. దీంతో ట్రాక్టర్ బోల్తా పడింది. వివరాల్లోకెళ్తే పశుపల గ్రామానికి చెందిన యశ్వంత్ అనే వ్యక్తి ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పసుపల గ్రామం నుంచి వెల్దుర్తి మండలం లక్ష్మీ నగరం గ్రామానికి పశువుల మేత కోసం వెళ్లే క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మైపర్‌లో క్యాంపస్ డ్రైవ్

విశాలాంధ్ర - కర్నూలుఎడ్యుకేషన్: నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపాల్ ఫార్మసీ కళాశాల యందు 13వ తారీకు గురువారం 9 గంటలకు మై పర్ క్యాంపస్ నందు డివిస్ ల్యాబ్ వారిచే పూల్ క్యాంపస్ డ్రైవ్ జరుగనుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ రకాల ఉద్యోగాల కోసం క్యాంపస్ డ్రైవ్ జరుగుతుందని, ఈ క్యాంపస్ డ్రైవ్‌కు బీ ఫార్మసీ, ఎంఫార్మసీ, బీటెక్ మెకానికల్, కెమికల్ డిపార్ట్మెంట్స్, బీఎస్సీ ఎమ్మెల్సీ వారు పాల్గొనడానికి అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగార్తులు కావాలని కళాశాల డైరెక్టర్ డాక్టర్ కోరారు.

మహిళల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైంది

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: కుటుంబాభివృద్ధితోపాటు దేశాభివృద్ధిలో మహిళలపాత్ర ఎంతో గొప్పదని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.వెంకట బసవరావు అభిప్రాయపడ్డారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగంవారి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కాలేజీ సెమినార్ హాల్లో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు సాధిస్తున్న విజయాలతోపాటు అందుకోవలసిన లక్ష్యాలను మదింపు చేసుకోవడానికి ఈ వేడుకలు ఒక గొప్ప అవకాశమన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పట్టించుకోని ప్రభుత్వం : సీపీఐ

విశాలాంధ్ర - ఆస్పరి: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఆరోపించారు. సోమవారం స్థానిక బస్టాండ్ దగ్గర సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా స్థానిక సీపీఐ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని, మాట్లాడుతూ జిల్లాలో పశ్చిమ ప్రాంతం తీవ్రంగా కరువు కాటకాలకు నిలయంగా మారి, లక్షలాది కుటుంబాలు వలసబోయి జీవిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం జిల్లాకు తీవ్రంగా అన్యాయం చేసిందని, మేము అధికారము లోకి వచ్చిన వెంటనే వేదావతి, గుండ్రేవుల రిజర్వా యర్, ఆర్డీఎస్ కుడి కాలువ నిధులు కేటాయించి పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపి జిల్లా

ప్రజలను తీవ్ర నిరాశపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. నీతి అయోగ్ చేయించిన సోషల్ ఎకనామిక్ సర్వేలో పేదరికంలో రాష్ట్రంలోని అట్టడుగున ఉన్న జిల్లాగా ఉమ్మడి కర్నూలు జిల్లా నమోదు కావడం చాలా ప్రమాదకరంగా కనపడుతుందన్నారు. దక్షణాది రాష్ట్రాల్లోనే అత్యంత వెనకబడిన కర్నూలు జిల్లా, పాలకుల నిర్లక్ష్యంతోనే ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. కర్నూలు నగరాభివృద్ధికి జిల్లాలో ఉపాధి కల్పించే నూతన పరిశ్రమలకు బడ్జెట్‌లో ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. జిల్లాలో అత్యంత వెనుక బడిన ఆలూరు నియోజక వర్గం సస్యశ్యామ లానికై వేదావతి ప్రాజెక్టు నిర్మాణం కోసం అసెంబ్లీ బడ్జెట్లో వెయ్యి కోట్లు కేటాయిం చాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు లను తక్షణమే పూర్తి చేయాలని అండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సీపీఐ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరు కుందప్ప, ఆంజనేయ, కృష్ణ, దస్తగిరి, ఏపీ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బడేసాబ్, రంగన్న, సీపీఐ శాఖ కార్యదర్శులు చంద్ర, హను మంతు, నరసప్ప, రామాంజనేయ, వీరేష్, హమాలి సంఘం అధ్యక్షులు చంద్ర, మల్లి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న, రమేష్, డిహెచ్పిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లన్న రంగప్పలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - హొళగుంద: మండల కేంద్రమైన హొళగుందలో ఎంపీడీవో ఆఫీస్ ముందు సోమవారం బడ్జెట్‌పై సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ నిజాముద్దీన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పెద్దహ్యాట బి.మారెప్ప మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతులు ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షులు రంగన్న, కార్యకర్తలు వెంకన్న, సలాం సాబ్, హీనహిత్, మల్లయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జిల్లాను ఎడారిగా మార్చేందుకు పాలకులు కుట్ర పన్నుతున్నారని సీపీఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ సమితి పిలుపుమేరకు కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కర్నూలు జిల్లా పూర్తిగా ఎడారిగా మారే పరిస్థితి ఉందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జిల్లా పశ్చిమ ప్రాంతంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ఈ

కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్, వెంకటేష్, నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న, ఈశ్వర్, బీసన్న అన్వర్, శాఖా కార్యదర్శులు సులోచనమ్మ, కుమార్ రాజా, రామాంజి ప్రజా నాట్యమండలి నగర అధ్యక్షులు శ్రీనివాసులు దప్పు బద్రి మాణిక్యం బతుకమ్మ ఆదిలక్ష్మి వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నందవరం: జిల్లాలోని పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, గుండ్రేవుల, హంద్రీనీవా, ఆర్డీఎస్ లకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి, సత్వరమే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపనగౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమేశ్వర్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి గిడ్డయ్య కోరారు. సోమవారం నందవరం బస్టండ్ వద్ద నిరసన చెప్పటారు. ఈ కార్యక్రమంలో తాయన్న, రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతన్న, కారుమంచి ఎంకన్న, నరసన్న, రామన్న గౌడ్, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -వెల్దుర్తి: స్థానిక పాత బస్టాండ్ నందు సీపీఐ ఆధ్వ ర్యంలో రాస్తా రోకో నిర్వ హించారు. కార్యదర్శి గిరి ఆధ్వర్యంలో నిర్వహించి ఈ సందర్భంగా సీపీఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి.కృష్ణ మాట్లాడారు. సీపీఐ సహాయ కార్యదర్శి డి.రాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చిలిపి కృష్ణ, వెంకటేశ్వర్లు, చిన్న వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు అనిల్, ఆటో యూనియన్ నాయకులు ఏఐఎస్ఎఫ్ బాలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం దగా కోరుతనానికి నిదర్శనమని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కేసీ జబ్బర్,తిమ్మ గురుడు,రాజీవ్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు విజేంద్ర, వీరేష్, మాలిక్, నరసింహారెడ్డి, ఖాజా, నరసింహులు, హనుమంతు, వెంకటేష్, ఇస్మాయిల్, లోకేష్, నాగరాజు, జయన్న, ఆంజనేయులు, రఫీ, నాయుడు, విజయ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోడుమూరు : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికి,సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు నిధులు కేటాయించడంలో మొండి చేయి చూపి అన్యాయం చేసిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ నాయకులు మునిస్వామి, రంగస్వామి, చిన్న, ఖాజా, దస్తగిరి, హమాలి కార్మికులు సుంకన్న, ఆది, మద్దిలేటి, రైతులు, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పెద్దకడబూరు : స్థానిక బస్టాండ్ ఆవరణంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, తాలూకా కార్యదర్శి జాఫర్ పటేల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దస్తగిరి, నాయకులు లక్ష్మన్న, మారెప్ప, తిక్కన్న, రామ్ రాజ్, గోపాల్, రెక్కల గిడ్డయ్య, చాకలి లక్ష్మన్న, చేదు సేమన్న తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -పత్తికొండ: జిల్లా అభి వృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. నాలుగు స్తంభాల మండపం దగ్గర సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన ధర్నా

నిర్వహించడం జరి గింది. సీపీఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కృష్ణయ్య, సురేంద్ర కుమార్, నాయ కులు కొత్తపల్లి గిడ్డయ్య, జొహరాపురం కాశీ, అల్తాఫ్, గుండు బాష పాల్గొన్నారు.

విశాలాంధ్ర - తుగ్గలి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం లోకి రాగానే సాగునీటి ప్రాజెక్టులు, వేదవతి ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్ట్, రాఘవేంద్ర హంద్రినివా ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయి స్తామని హామీ ఇచ్చి 2025 -26 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్లో జిల్లాకు తీరని అన్యాయం చేశారని సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్ మండిపడ్డారు.

విశాలాంధ్ర - ఆదోని రూరల్: అత్యంత వెనుక బడిన పశ్చిమ ప్రాంతంలో ఆదోని నియోజక వర్గానికి రూ.2 వేల కోట్లు నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు, సీపీఐ పట్టణ, మండల కార్యదర్శిలు సుదర్శన్, కల్లు బావిరాజు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మునిసిపల్ మైదానం నుంచి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి విజయ్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వైటీ భీమేష్, వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి ఓబీ నాగరాజు, జిల్లా సమితి సభ్యులు హుసేని, రైతు సంఘం జిల్లా నాయకులు బసాపురం గోపాల్, సీపీఐ నాయకులు మదిరి ఎల్లప్ప, కొత్తూరు గంగన్న, నాగరాజు, మెకానిక్ వలి, సాగర్, పుష్పరాజు, నరసింహులు పాల్గొన్నారు.

పేద ఆర్య వైశ్యులకు చేయూత

విశాలాంధ్ర - వెలుగోడు : నిరుపేద ఆర్యవైశ్యులకు చేయూత అందిస్తామని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి మహేష్ అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో నిరుపేద ఆర్యవైశ్య మహిళలకు గ్రైండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భవనాసి మహేష్ మాట్లాడుతూ భవనాసి వెంకటసుబ్బయ్య శెట్టి, వెంకమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా 35 గ్రైండర్లు,తోపుడు బండ్లు,చిరు వ్యాపారులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని గొడుగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందరి సహకారంతో నిరుపేద ఆర్యవైశ్యులకు షష్టిపూర్తి కార్యక్రమాన్ని తన సొంత నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు.వెలుగోడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో మూడు గ్రైండర్లు,రెండు కుట్టు మిషన్లు, ఒక తోపుడు బండి పంపిణీ చేశారు. అమ్మవారిశాలకు మహిళలు ప్రతి శుక్రవారం అధిక సంఖ్యలో పాల్గొంటే నా వంతుగా 11 మందికి ఒడిబియ్యం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. నిరుపేద ఆర్యవైశ్యులు ఆర్థికంగా ఎదుగుదల కోసం తాను ముందు ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు బల్లాని వెంకట సత్యనారాయణ, లాలం నాగార్జున, నాగేళ్ల సుబ్రమణ్యం, శ్రీనివాసులు, వేణుగోపాల్, బొగ్గరపు లక్ష్మీనారాయణ, హరిబాబు, తాళ్లూరి సంజీవరాయ ప్రసాద్, లాలం మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకుని నిలువ చేయండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టుకొని వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం న్యూఢిల్లీ నుండి జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరూ నీటిని ఒడిసి పట్టుకొని సద్వినియోగం చేసుకొనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దేశంలోని కొన్ని ప్రాంతాల కలెక్టర్ల పనితీరును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్రొత్తగా ఏమి చేస్తున్నారు తెలుసుకుని సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. వారు చేసిన వాటిని ఇతర ప్రాంతాల్లో కూడా అమలు చేసే విధంగా చర్యలు ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, పారిశ్రామికవేత్తల ఆర్థిక సహాయం మరియు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కర్మభూమి, మాతృభూమి కేలియే కుచ్ కర్నా హై అన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోరిక మేరకు జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకొని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులతో మాట్లాడుతూ మీమీ పరిధిలో జరుగుతున్న జల్ సంచై, జన్ భాగిదారి పనులు చేయవలసిందిగా ఆదేశించారు. జరుగుతున్న పనుల వివరాలు మరియు జరిగిన పనుల వివరాలు యాప్‌లో అప్లోడ్ చేయవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా పీడీ డ్వామాకు ఫారం పాండ్స్, డగౌట్ పాండ్స్, చెక్ డామ్‌లు, అమృత సరోవర్, పర్కులేషన్ ట్యాంకులు, తదితర పనుల వివరాల నివేదిక కలెక్టర్ కు అందచేయవలసిందిగా ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్, కమ్యూనిటీ సోక్ పిట్ తదితర పనుల వివరాల నివేదిక కలెక్టర్‌కు అందచేయవలసిందిగా ఆదేశించారు. ఎస్ఈ ఇరిగేషన్‌ను చెరువులు, మైనర్ డామ్‌ల పునరుద్ధరణకు చేపడుతున్న పనుల తదితర వివరాల నివేదిక కలెక్టర్ కు అందచేయవలసిందిగా ఆదేశించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్డబ్ల్యుఎస్ఎస్ ఈ నాగేశ్వర రావు, పీడీ డ్వామా వెంకటరమణయ్య, ఇరిగేషన్ ఎస్ఈ ద్వా రకనాథ్ రెడ్డి, డీడీ గ్రౌండ్ వాటర్ శ్రీనివాసా రావు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం సందర్భంగా ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ మహేష్ రెడ్డి, యాగంటిపల్లె ఉప ఉప సర్పంచ్ మౌళీశ్వర రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: పట్టణంలోని 37, 38 వార్డులు నందమూరి నగర్, వైఎస్ఆర్ నగర్లో నూతనంగా నిర్మిస్తున్న రోడ్లు, కాల్వ పనులను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ వార్డు పర్యటనలో ఇచ్చిన మాట ప్రకారం రోడ్లు కాలువలు నిర్మించడం జరుగుతుందన్నారు. నంద్యాల అభివృద్ధి టీడీపీ హయాంలోనే జరుగుతుందని, గతంలో కూడా టిడిపి హయాంలో వేసిన రోడ్లు కాలువలే తప్ప గత వైసిపి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో దేరెడ్డి శివనాగిరెడ్డి, బుగ్గ రాముడు, మరాఠి సూరి, కామిని మల్లికార్జున, ఉప్పరి సురేష్, ఇసుక చాంద్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కట్టుకొని ఆనందంగా ఉండండి

విశాలాంధ్ర - హొళగుంద: ప్రజలు సొంత ఇల్లు నిర్మించు కొని కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో, ఆనందం తో ఉండాలని ఎమ్మెల్యే విరుపాక్షి కోరారు. ఎల్లార్తిలో సోమవారం వైసీపీ యువ నాయకుడు కొత్తగా నిర్మించిన నూతన గృహప్రవేశాన్ని ఎమ్మెల్యే విరు పాక్షి ప్రారంభించారు. ఎమ్మెల్యే విరుపాక్షికి వైసీపీ నాయకులు తప్పెట్లు, తాళాలతో పురవీధుల గుండా ఊరేగిస్తూ ఘనంగా స్వాగతించారు. ఎమ్మెల్యే విరుపాక్షికి వైసీపీ నాయకుడు దరగప్ప దంపతులు శాలువా వేసి పూలమాలలతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ హయంలో పేద ప్రజలకు ఉచితంగా జగనన్న కాలనీలో ఇండ్లు నిర్మించి ఇచ్చామని, మహిళల పేరిట ఇంటి పట్టాలు మంజూరు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఏమీ ఇవ్వకుండా సూపర్ సిక్స్ పథకాలు గాలికి వదిలేసారని ఆరోపించారు. సర్పంచ్ కురవ చాముం దేశ్వరి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కేగిరి, పార్టీ నాయకులు దరగప్ప, కోయిల తోట శేషప్ప, మండల కన్వీనర్ షఫీ ఉల్లా పాల్గొన్నారు.

డయల్ యువర్ డీఎం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: మండల పరిధిలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో ప్రజా రవాణా సమస్యల పై మంగళవారం ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తిరుపతయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోవెలకుంట్ల డిపో పరిధిలో ఏవైనా సమస్యలు, ఫిర్యాదులను సెల్ నెంబర్ 9959225798కు తెలియజేయాలని కోరారు. ఈ అవకాశాన్ని డిపో పరిధి లోని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సీఐ మంజునాథరెడ్డిని, శీనయ్యను సన్మానించిన యాగంటి ఆలయ సిబ్బంది

విశాలాంధ - బనగానపల్లె: మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటిలో వెలిసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉమా మహేశ్వర స్వామికి వచ్చే భక్తులకు సేవా కార్యక్రమాలు చేసినందుకు సహకరించిన నంద్యాల జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షుడు టంగుటూరి సీనయ్య, రూలర్ సీఐ మంజునాథ్ రెడ్డి అభినందించిన ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌలిశ్వర్ రెడ్డి,ఆలయ సిబ్బంది రమేష్ కలిసి సాలువతో సన్మానించి ఉమామహేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

పూజారుల శిక్షణలో వెలుగోడువాసులు

విశాలాంధ్ర - వెలుగోడు : మండలం గుంతకందల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు నాయక్ అనంతపురం జిల్లా గుండాల తండా సమీపంలో పీకలేటయ్య జలపాతం వద్ద బంజారాల దేవతలకు సంబంధించి పూజారుల శిక్షణ కార్యక్రమాన్ని పొందడం జరిగిందని అన్నారు. బంజారాల ఆచారాలు వ్యవహారాలు, బంజారా గుడి లో పాటించాల్సిన నియమ నిబంధనలు గుడి శుభ్రత, స్వచ్ఛత బోగ్ ఎలా చేయాలి, ఎప్పుడు చేయాలి అనే అంశం మీద రెండు రోజులు 8, 9 తేదీలలో జరిగే శిక్షణలో పాల్గొని శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి శిక్షణ యోగ్యతాపత్రం నిర్వాహకులు ఇచ్చారు. గుంతకందాల గుడి పూజారి దుమావత్ వెంకటేష్ నాయక్‌తో పాటు, జమ్మినగర్ తండా వెలుగోడు గుడి పూజారి కూడా పాల్గొన్నారు.

నేటి నుండి రామ తీర్థ పుట్టాలమ్మ సన్నిధిలో బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని ఆర్.కృష్ణాపురం గ్రామంలో వెలిసిన శ్రీ రామ తీర్థ లక్ష్మీనరసింహస్వామి మరియు పుట్టాలమ్మ దేవత, పరశురామలింగేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో బ్రహ్మోత్సవాలు నేటి నుండి అనగా మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి సాయి జయచంద్రా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11న మంగళవారం కలశ స్థాపన, ధ్వజారోహణం, రాత్రి ఉత్సవం, 12న బుధవారం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్ర ప్రభ వాహనం, 13 వ తేదీ దీక్ష హోమం, వాస్తు హోమం రాత్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం తదుపరి శేష వాహనం ఉంటుందన్నారు. 14 న దీక్ష హోమం రాత్రి హనుమంతు వాహనం, 15 న దీక్ష హోమం, పూర్ణాహుతి, రాత్రి గరుడోత్సవం, 16 న ఆదివారం శ్రీవారి కి వసంతోత్సవం శ్రీవారి పాన్పు సేవ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాలను పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

బాలికల చదువుకు పునాదులు వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే

విశాలాంధ్ర -గోనెగండ్ల: భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 128వ వర్ధంతి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గోనెగండ్లలోని బస్టాండ్ ఆవరణంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి దేశంలోనే మొట్టమొదటిగా పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని ఆమె అన్నారు. ఆమె దాదాపు 150 సంవత్సరాల క్రితం భయంకరమైన ప్లేగు వ్యాధి బారిన పడిన రోగులకు తన ఇంటిని హాస్పిటల్‌కి మార్చి తానే స్వయంగా చికిత్స అందించి రోగులకు సేవ చేస్తూ అదే ప్లేగు వ్యాధితో మరణించిన గొప్ప మానవతావాది అని అన్నారు. 1848లో మొట్టమొదట సారీ పూణేలో బాలికల విద్యాలయం ఏర్పాటు చేసిందన్నారు. మహిళల హక్కులు, సాధికారత కోసం సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని, బాలికల చదువుకు పునాది వేసిన మహిళ తొలిసారిగా నినదించిన సావిత్రిబాయి పూలే అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు మునిస్వామి, మారేష్, ఆటో యూనియన్ నాయకులు వీరన్న గౌడ్, వీరేష్, శ్రీను, వలి, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్ హాజీ మహమ్మద్ అండ్ సన్స్ వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం మెయిన్ బజార్లోని హజరత్ ఖాజా జమాల్ బాష సాహెబ్ ఆశీస్సులతో జమాల్ బాషా దర్గా ఎదురుగా డీఎస్ హాజీ మహమ్మద్ అండ్ సన్స్ వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, ఎమ్మెల్సీ ఇషాక్ బాష, పట్టణ టీడీపీ అధ్యక్షులు మనియార్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఫిరోజ్, ఇషాక్ బాషాలు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమని, డీఎస్ రసూల్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం పుణ్యకార్య మన్నారు. డీఎస్ రసూల్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ప్రతి సంవత్సరం తమ ట్రస్టు తరుపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు వ్యాపారస్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు గంగిశెట్టి విజయకుమార్, వైస్ ఛైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, మౌలానా అబ్దుల్ హాది, మౌలానా అబ్దుల్ సలాం, ఇద్రిస్ మౌలానా, కౌన్సిలర్ సమద్, షేక్షా, యూనుస్, షేక్ సద్దాం, ఉమర్, పర్వేజ్,ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కన్ను కోల్పోయిన బాధితుడుని పరామర్శించిన ఎన్ఎండీ ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : క్రికెట్ సంబరాల్లో అకతాయిలు శృతి మించి, బాణాసంచా కాల్చడంతో నంద్యాల వాసి ఎడమ కన్ను కోల్పోయాడు. ఆ బాధితుడిని సంజీవనగర్ గేట్ దగ్గర గల శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కి చేరుకొని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు విజయం సాధించడంతో ఆదివారం సాయంత్రం నంద్యాలలో యువకులు సంబరాలు జరుపుకున్నారు. అయితే, కొందరు అకతాయిలు మద్యం సేవించి విచ్చలవిడిగా బాణాసంచా కాల్చడం తీవ్ర పరిణామాలకు దారి తీసిందన్నారు. నంద్యాల పట్టణం జగజ్జననినగర్‌కు చెందిన చిరు పండ్ల వ్యాపారి మాబాషా తన పనులు ముగించుకుని ఇంటికి వెళ్లే సమయంలో శ్రీనివాస్ సెంటర్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిలిచిన సమయంలో కొంతమంది అకతాయిలు కాల్చిన బాణా సంచా నేరుగా అతని కంటిపై పడింది. ఈ ఘటనలో ఆయన ఎడమ కన్నుకు తీవ్ర గాయం కాగా, స్థానికులు హుటా హుటిన ఆసుపత్రికి తరలించారని, ఈ ఘటన తెలుసుకున్న టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. బాలాజీ నర్సింగ్ హోమ్‌లో వైద్యులు అత్యవసర చికిత్స అందించి, గాయం తీవ్రతను పరిశీలించిన తర్వాత, బాధితుడి ఎడమ కన్నును పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. ఈ సంఘటన ఎంతో బాధాకరమని, ఒకరి నిర్లక్ష్యం వల్ల మరొకరి కన్ను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఆ బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణతను సాధించాలి

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సరస్వతి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితుడు వారణాసి గోపి శర్మ పదవ తరగతి పరీక్షలకు వెళ్లే విద్యార్థుల పెన్నులు, హాల్ టికెట్లను విగ్రహం ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులకు సరస్వతి విశిష్టతను తెలుపుతూ జ్ఞానం, సంగీతం, అభ్యాసం, కళలకు దేవత అయిన సరస్వతి దేవిని ఆరాధించే పండుగ సరస్వతి పూజ అని, పుస్తకాలు, సంగీత వాయిద్యాలు లేదా ఖాతా పుస్తకాలను సరస్వతి దేవి ముందు ఉంచి పూజిచడం శుభ సూచకమన్నారు. విద్యార్థులు ప్రతి సంవత్సరం మన పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించుకుని పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు రాసి, విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతను సాధించేలాగా సన్నద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు పెన్నులు, ప్యాడ్స్ అందజేత

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని పదో తరగతి విద్యార్థినిలకు చేయూత ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో సహకారం అందించారు. సోమవారం కస్తూర్బా పాఠశాల నందు ప్రిన్సిపాల్ లక్ష్మి అధ్యక్షతన 37 మంది విద్యార్థినిలకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంద విజయ్ కుమార్, ఎంఈఓ అబ్దుల్ కలాం పెన్నులు ప్యాడ్స్ ను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని పెంచుకొని పేదలకు నిర్భాగ్యులకు సేవలందిం చాలన్నారు. చేయూత ఫౌండేషన్ అందిస్తున్న సేవలు సహకారాన్ని ఎంఈఓ అబ్దుల్ కలాం కొనియాడారు. కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయం అకౌంటెంట్ కాంతారావు, మద్దిలేటి, ఎంఎస్పీ మండల అధ్యక్షులు గోపాల్ గారి దస్తగిరి, బాష, మంద వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు లింగాల దస్తగిరి, చిరంజీవి పాల్గొన్నారు.

వేణుగోపాలన్ అలంకారంలో జ్వాల నరసింహస్వామి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడో సోమవారం జ్వాలా నరసింహస్వామి వేణుగోపాలన్ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అహోబిల మఠం 46వ పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహదేశికన్ స్వామి సమక్షంలో అహోబిలం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మణియార్, అడ్మినిస్ట్రేషన్ అధికారి సుదర్శన్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఉదయం జ్వాల నరసింహ స్వామిని వేణుగోపాలన్ అలంకారంతో పాటు శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి జ్వాల నరసింహ స్వామి పొన్నచెట్టు వాహనంపై కొలువు దీరి భక్తులకు దర్శనమిచ్చారు. పూజల అనంతరం పొన్నచెట్టు వాహనంపై స్వామివారిని కూర్చోండ బెట్టి ఆలయ మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.

దిగువ అహోబిలంలో : దిగువ అహోబిలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం వేకువజామునే ఉత్సవమూర్తులైన ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం మోహిని అలంకారంలో ఉన్న ప్రహ్లాద వరద స్వామికి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ మాడ వీధుల గుండా ఊరేగింపుగా మఠం వద్దకు తీసుకొని వచ్చారు. మఠం వద్ద 46వ పీఠాధిపతి శ్రీవన్ శ్రీ శఠగోప రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామి ఉత్సవ మూర్తులకు మహా మంగళ హారతి సమర్పించి పూజలు నిర్వహించారు. మఠం నుండి మోహిని అలంకారంలో ఉన్న స్వామివారిని నవనారసింహుల్లో ఒకరైన చత్రవట నరసింహస్వామి ఆలయం వద్దకు ఊరేగింపుగా తీసుకొని వెళ్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం వద్దకు వచ్చిన స్వామి పల్లకికి సత్రం ఉపాధ్యక్షులు గూడూరు సంజీవ రాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శరభ వాహనంపై ప్రహ్లాద వరద స్వామి కొలువుదీర్చి మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం



విశాలాంధ్ర- పాణ్యం : భారత దేశంలో మహిళకు విద్య ఎంతో అవసరమని గుర్తించి సామాజిక వివక్షను ఎదుర్కొని తన భర్త అయిన మహాత్మ జ్యోతిరావు పూలే ద్వారా విద్యను అభ్యసించి మొట్టమొదటి భారతదేశ మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తించబడిన సావిత్రిబాయి పూలే వర్ధంతి స్థానిక డిగ్రీ కళాశాల నందు సోమవారం నిర్వహిం చడం జరిగింది. సమాజ్‌వాది పార్టీ జిల్లా అధ్యక్షులు పెరుగు శివ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చదువు చెప్పడానికి వెళుతున్న సందర్భంలో ఆనాటి ఛందసవాదులు ఆమెపై బురదనీలు చల్లి అవమానించే వారు. ఆమె పాఠశాల నిర్వహించడానికి సహకరించిన ఫాతిమా షేక్ గారు భారతదేశంలో మొట్టమొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలుగా కీర్తించబడ్డారన్నారు. సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు మహిళలకు విద్యతోపాటు, సమాజంలో ఉన్న వివక్షను ఎదిరించి సతీసహగమనాన్ని రూపుమాపే ఉద్యమం తో పాటు అణగారిన వర్గాల కోసం దళితుల కోసం భారత సమాజంలో అందరి సమానులేని తన భర్త అయినా మహాత్మ జ్యోతిరావు పూలే గారు స్థాపించిన సత్యశోధకు సమాజ్ ద్వారా అనేక సామాజిక ఉద్యమాలు చేసి విజయం సాధించారన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తులను గుర్తు చేసుకోవడం, నేటి సమాజానికి వీరి గురించి తెలియజేయడం మన కర్తవ్యంలో మొదటిగా గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఉపాధ్యాయురాలు ఫరీదా ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీసీ సంఘం నాయకులు మద్దయ్య,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, గోపాలస్వామి,వాల్మీకి సంఘం నాయకులు వెంకట్, నాయుడు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో తాగునీటి సమస్య రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశిం చారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు రాగా, వాటి పరి ష్కారానికి చర్యలు తీసుకుంటామని అర్జిదారులకు కమిషనర్ హామీ నిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ క్రిష్ణ, మేనేజర్ ఎన్. చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, టీపీఆర్ఓ వెంక టలక్ష్మి, శానిటేషన్ సూపర్వైజర్

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోండి

విశాలాంధ్ర-హొళగుంద: గ్రామాన్ని ప్రతిఒక్కరూ పరిశుభ్రంగా ఉంచు కోవాలని ఈఓపీఆర్డీ చక్రవర్తి సోమవారం కోరారు. చెత్త నుండి సంపద సేకరణపై సోమవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను ఎక్కడంటే అక్కడ వేయరాదన్నారు. చెత్తను తమ ఇంటి వద్ద ఉంచుకుంటే గ్రామ పంచాయతీ వాహనాలు ఇంటి ముంగిట వస్తాయని, ప్రజలు చెత్తను అందులో వేసి గ్రామ సుందరీ కరణకు సహకరించాలని కోరారు. రైతులు సేంద్రియ ఎరువులను కొని పంట పొలాలకు తక్కువ ధరలకు వేసుకుంటే ఎక్కువ దిగుబడి సాధించ వచ్చని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ, సర్పంచ్ చలువాది రంగమ్మ, వైసీపీ నాయకుడు పంప పాల్గొన్నారు.

ఓపెన్ పరీక్షలకు 163 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా నుండి ఓపెన్ పబ్లిక్ పరీక్షకు మొత్తం 1342 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 1179 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 163 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సామెల్ పాల్ సోమవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రెగ్యుగలర్ ఇంటర్ సెకండియర్ పరీక్షలకు రావలసిన వారు 18481 గాను పరీక్షలు రాసిన విద్యార్థి విద్యార్థులు 18132, మిగతా 349 విద్యార్థి విద్యార్థులు హాజరు కాలేకపోయారు. ఎలాంటి మాస్ కాపీ జరగలేదని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర -వెల్దుర్తి: మండల కేంద్రంలోని ఎన్హెచ్ 44 హైవే సమీపంలో ఉన్న తిక్క తాత స్వామి టెంపుల్ సమీపంలో ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్‌ను ఢీకొంది. దీంతో ట్రాక్టర్ బోల్తా పడింది. వివరాల్లోకెళ్తే పశుపల గ్రామానికి చెందిన యశ్వంత్ అనే వ్యక్తి ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పసుపల గ్రామం నుంచి వెల్దుర్తి మండలం లక్ష్మీ నగరం గ్రామానికి పశువుల మేత కోసం వెళ్లే క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.